# బజాజ్ ఎలక్ట్రికల్ నికర లాభంలో 8 శాతం వృద్ధి

ముంబయి : బజాజ్ ఎలక్ట్రికల్ సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసి కంలో నికరలాభంలో 8 శాతం వృద్ధితో రూ. 26.92 కోట్లు ఆర్జించింది. గత ఏడాది ఇదే క్యూ2లో రూ. 24.98 కోట్లు నమోదు చేసింది. అమ్మకాల్లో 4.7 శాతం వృద్ధితో రూ. 733.81 కోట్లు నమోదు చేసిందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. కంపెనీ సీఎండీ శేఖర్ బజాజ్ ఫలితాలపై స్పందిస్తూ మార్కెట్లో పరిస్థితులు తమకు అనుకూలంగా లేవని కమాడిటీ ధరల్లో ఒడుదుడుకులు, ఎక్స్ఛేంజీ రేట్లు తరచు హెచ్చుతగ్గుల వల్ల తమ లాభాల మార్జిన్‌పై ప్రభావం చూపించిందని ఆయన చెప్పారు. రాబోయే పండుగ సీజన్‌లలో అమ్మకాలు మరింత పుంజుకుని వచ్చే త్రైమాసికాల్లో లాభాలు మరింత పెంచుకుంటామన్నారు.